# అలంపూర్ అభివృద్ధికి పాటుపడుతా

ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి



**ప్రజాపక్షం/ఉండవెలి:** అల్లంపూర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు నిరంతరం పాటుపడతానని ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నారు. సోమవారం జోగులాంబ బాల పరమేశ్వర ఆలయాల సందర్శించి మాజ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఆలయం అధికారులు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యే విజయ్ ని పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరాలయంలో కెసిఆర్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అల్లంపూర్ మాజీ ఎంపిపి దళిత ఆంజనేయులు అనారోగ్యంతో ఉండడంతో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి ఎమ్మెల్యే విజయుడు పరామర్శించారు. ఆరోగ్యం కుదుటపడే విధంగా చూసుకోవాలని వారు తెలిపారు. అనంతరం వివాహ వేడుకలు పలు అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి కేంద్రీకరించారు. ఈ సందర్భంగా ఆలయం కార్యనిర్వహణాధికారి సురేందర్ కుమార్, దేవాలయం చైర్మన్ జగన్‌రెడ్డి, డైరెక్టర్లు చల్లా అభిమానులు స్థానికులు పాల్గొన్నారు.

# పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ముడా చైర్మన్ లక్ష్మ ణ్ యాదవ్




**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ముడా చైర్మన్ లక్ష్మ ణ్ యాదవ్ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆదేశానుసారం సోమవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని సన్‌షైన్ హై స్కూల్, స్టేయిన్లీ మాడల్ స్కూల్, లిటిల్ రోజ్ హై స్కూల్ చాణక్య హై స్కూల్, బ్రిలియంట్ హై స్కూల్ పాఠశాల లో విద్యార్థులకు ఎమ్మెల్యే ఆత్మీయ కానుక డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను ఉచితంగా అందజేశారు. అనంతరం ముడా చైర్మన్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చేయుటకు ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. తన సొంత నిధులతో ఉచితంగా డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు అందజేస్తున్నారని ఆయన చెప్పారు. పదవ తరగతి ఉన్నత చదువులకు ఫౌండేషన్ కోర్సు లాంటిదని, పదవ తరగతిలోని సంబంధించిన అన్ని సబ్జెక్టులు మంచిగా చదివితేనే ఉన్నత చదువులకు ఎలాంటి ఇబ్బందులు రావని ఆయన చెప్పారు. మళ్లీ ఒకసారి పదవతరగతిలో ఉన్న అన్ని సబ్జెక్టులను రీవిజన్ చేసుకుని రానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మీరంతా మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాంతన్న యాదవ్, కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.

# నూనె గింజల పంటలను ప్రోత్సాహించాలి

కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.ప్రభాకర్ రెడ్డి




**ప్రజాపక్షం/బిజినేపల్లి:** నూనె గింజ పంటలైన నువ్వులు తదితర వాటిని ప్రోత్సాహించి సాగు చేయాలని కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ప్రభాకర్ రెడ్డి సోమవారం అన్నారు. సోమవారం రోజు కెవికె లో నూనె గింజల సాగు సామూహిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు నూనె గింజల సాగు చేసి అధిక దిగుబడులు పొందాలన్నారు. నూనె గింజల గ్రామాన్ని నమూనా అభివృద్ధి చేయడానికి సిఎఫ్‌ఎల్‌డి పథకం కింద వసంతపూర్ గ్రామానికి చెందిన రైతులకు నువ్వుల నూనె గింజల విత్తనాలను పంపిణీ చేశారు. నూనె గింజల సాగు ఆ గ్రామంలో సుమారు 125 ఎకరాలకు గాను సాగు చేసే విధంగా వారు ప్రోత్సాహిస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు మేలైన యాజమాన్య పద్ధతులు సలహాలు సకాలంలో అందజేస్తారని ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం డా.రామకృష్ణ మాట్లాడుతూ నూనె వేసి గింజల రకాలు అధిక దిగుబడించే నూనె గింజలను సాగు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.రాజశేఖర్ , డా.ఆదిశంకర్, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# చోరీకి గురైన ఫోన్లు రికవరీ



**ప్రజాపక్షం / పెబ్బేరు:** పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి గురైన మొబైల్ ఫోన్‌లను సెంట్రల్ ఎక్విప్మెంట్ ఇన్వెసిగేషన్ రిజిస్ట్రీ అప్లికేషన్‌లో నమోదు చేసిన బాలరాజు ఆర్/ఓ పెబ్బేరు , జంపన్న ఆర్/ఓ రంగాపూర్ , పురుషోత్తం ఆర్/ఓ, షేర్‌పల్లి, కె. పరమేష్ గౌడ్ ఆర్/ఓ గుమ్మడం, ఎ. నాగరాజు ఆర్/ఓ తిప్పాయిపల్లి గ్రామాలకు చెందిన వీరి ఫోన్లను హరిప్రసాద్ రెడ్డి రికవరీ చేసి వారికి అప్పగించడం జరిగింది. దీంతో బాధితులు సంతోషం వ్యక్తం చేస్తూ పోలీస్ డిపార్ట్మెంట్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

**ప్రజాపక్షం / కొత్తకోట:**కొత్తకోట పిహెచ్‌సిలో ప్రజలకు మెరుగైన సేవలందించి ప్రజల వైద్య ఖర్చులను తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం కొత్తకోటకు కొత్తగా నియమింపబడిన వచ్చిన డాక్టర్ శ్రావణిని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మేస్త్రీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన మార్కెట్ కమిటీ చైర్మన్ పి. ప్రశాంత్ , సిడిసి చైర్మన్ గొల్ల బాబు మాట్లాడుతూ ఫీల్డ్ లెవల్ లో ఆశాలు, ఎఎన్ఎంలు , హెల్త్ సూపర్ వైజర్లు ప్రజలకు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించి ఎప్పటికప్పుడు ఫే,ఎంట్లు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని నూతనంగా వచ్చిన డాక్టర్‌ను కోరారు. డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2007లో ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం వైద్య రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు నిరుపేద ప్రజల ఆరోగ్య ప థకం ద్వారా ఆరోగ్య భద్రత కల్పించడంపై ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు పెంచింది. వాటి పైన అవగాహన కల్పించాలని డా.ను సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో వేముల శ్రీనివాస్ రెడ్డి, ఎన్‌జె బోయేజ్ , పి. కృష్ణారెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, సలీం ఖాన్ , రామోహన్ రెడ్డి, మోహన్ రెడ్డి, జేఎం మిషేక్ , రవీందర్ రెడ్డి, జె. సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# సత్వరమే ప్రజావాణి ఫిర్యాదులకు పరిష్కారం



**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ లో ఉన్న అర్జీలను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి .76 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు లకు విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. కాగా,అర్జీలను వెంటదివెంట పరిశీలన జరుపుతూ ప్రజావాణి సైట్ లో వివరాలను నమోదు చేయాలి కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో జిల్లా అధికారులకు కలెక్టర్ పలు అంశాలపై సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు మండలం లో ఎంపిక చేసిన గ్రామంలో అర్హులైన వారి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కు ఎం.డి.డి.ఓ లాగిన్ నుండి జిల్లా కలెక్టర్ లాగిన్ కు పుష్ చేయాలని, జిల్లా ఇన్చార్జీ మంత్రి ఆమోదంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. మిగతా గ్రామాల్లో కూడా ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన లబ్ధిదారుల ను పరిశీలన పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రతి మండలం లో పరిశ్రమల శాఖ, బ్యాంక్ ల ద్వారా రుణం అందించి ఇటుకలు తయారీ, సెంట్రింగ్ యూనిట్‌లు ఏర్పాటుకు డిఆర్డి ఓ మెప్మా స్వయం సహాయక సంఘాల మహిళలు, యువజన గ్రూప్ అనుసంధానం చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్.సి.ఎస్.టి.బి.సి. మైనార్టీ సం క్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కె.జి.బి.వి లు మండల ప్రత్యేక అధికారులు తనిఖీ లు నిర్వహించి పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం నాణ్యత తనిఖీ లు నిర్వహించాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అన్ని కార్యాలయాల ఉద్యోగులు బయో మెట్రిక్ హాజరు తప్పని సరి అన్నారు. అనుమతి లేకుండా గైర్హాజరు అయిన వారిపై, ఆలస్యంగా వచ్చిన హాజరు ను సమావేశం లో సమీక్షించి అటువంటి ఉద్యోగుల పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# సాగునీటి కోసం రైతుల ధర్నా



**ప్రజాపక్షం / పాన్‌గల్ :**పాన్‌గల్ మండలంలోని అన్నారం, అన్నారం తండా గ్రామాలలో రైతులకు సాగు నీటి కష్టాలు రావడంతో సాగునీటిని విడుదల చేయాలని సోమవారం రైతులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ రైతు ధర్నాకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయక్ హాజరై మాట్లాడారు. మంత్రి నియోజకవర్గంలో గ్రామాలలో రైతులకు సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. మంత్రి స్పందించి వెంటనే రైతాంగానికి సాగునీటి కష్టాలు తీర్చాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు సాగునీటి కష్టాలు, తాగునీటి కష్టాలు,విద్యుత్ కష్టాలు లేవన్నారు. రైతుల శ్రేయసే లక్ష్యంగా సిఎం కెసిఆర్ కృషి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతాంగాన్ని విస్మరించిందన్నారు. కిష్టాపూర్ గ్రామ సమీపంలో రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణం కోసం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డిల కృషితో రామన్న గట్టు రిజర్వాయర్ మంజూరుకు కృషి చేశారని, ప్రస్తుత మంత్రి జూపల్లి రిజర్వాయర్ మంజురును మరుగున పడవేశారన్నారు. రిజర్వాయర్ ఏర్పాటుతోనే సాగు, తాగు నీటి కష్టాలు తీరుతాయన్నారు. రైతుల ధర్నాపై విషయం తెలుసుకున్న సీఐ కృష్ణ, ఎస్ఐ శ్రీనివాసులు అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి ధర్నాను విరమింపజేశారు. మాజీ సర్పంచ్ మేస్త్రీ రాములు, కురుమూర్తి, గోపాల్, నాయక్, రాంసింగ్, రవి నాయక్, బాలునాయక్, మహేందర్, రైతులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితోనే మహిళా సాధికారత సాధ్యం

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** స్వయం ఉపాధితోనే మహిళా సాధికారత సాధ్యమని, సొంతకాళ్లపై నిలబడేందుకు స్వయం ఉపాధి పునాదిఅని ఐక్యత ఫౌండేషన్‌చైర్మన్, టాస్క్‌సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఐక్యతఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మహిళా జాబ్‌మేళా కార్యక్రమానికి ఐక్యతఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, ఫాక్స్‌కాన్‌కంపెనీ హెచ్‌ఆర్‌హెడ్‌నిక్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. మహిళలు ఆర్థిక అభివృద్ధిసాధిస్తే కుటుంబం పురోగతి చెందుతుందన్నారు. ఫాక్స్ కంపెనీలో ఉద్యోగంపొందితే కల్వకుర్తి పట్టణకేంద్రంనుండి రవాణాతోపాటు బోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇఎస్ఐ, పిఎఫ్‌లు వర్తిస్తాయని వారు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళలు, యువత, ఫాక్స్‌కాన్‌సిబ్బంది వీర, మహేష్, టాస్క్‌సిబ్బంది లావణ్య, ఐక్యతఫౌండేషన్ సభ్యులు అనిల్, శ్రీపతి,శేఖర్ పాల్గొన్నారు.

# కులగణన చేపట్టిన ఘనత సిఎం రేవంత్ రెడ్డిదే



**ప్రజాపక్షం/ మక్తల్ :** వివరాలు ఇవ్వనివారు రీసర్వే లో అందించాలి అన్ని వర్గాలకు జనాభా ప్రాతిపదికన సమన్యాయం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ సూచనల మేరకు ఆయన ఆదేశాలతో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గతంలో కేవలం ఆలోచన చేసేందుకు సైతం సాహసించని స్థాయిలో కులగణన సర్వే నిర్ణయం తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా 50 రోజులపాటు దాదాపు లక్షకు మందికి పైగా ఎన్యుమరేటర్లు పాల్గొని 150 కుటుంబాలకు ఒక యూనిట్ గా తీసుకొని కులగణన సర్వేను నిర్వహించి విజయవంతంగా పూర్తి చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతై రాష్ట్రవ్యాప్తంగా 3కోట్ల 54 లక్షల జనాభా , 1కోటి 15 లక్షల 17 వేల 457 కుటుంబాలు ఉండగా, 1 కోటి 12 లక్షల 15 వేల 134 కుటుంబాల సర్వే పూర్తి చేశారని. కేవలం 3 లక్షల కుటుంబాల సర్వే మిగిలి ఉందని తెలిపారు. దాదాపు 96 శాతం సర్వే పూర్తి కాగా. మిగతా కుటుంబాలు అందుబాటులో లేక పోవడం, ఇతర కారణాల వల్ల సర్వేకు వివరాలు అందించలేదని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణా రెడ్డి, చంద్రకాంత్ గౌడ్, రవికుమార్ యాదవ్, గణేష్ కుమార్, ఏ రవికుమార్, ఆనంద్ గౌడ్, కోళ్ళ వెంకటేష్, రాజప్ప గౌడ్, శివరాం రెడ్డి, కావలి ఆంజనేయులు, కావలి రాజేందర్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, వాకిటి భాస్కర్, ఆనంపల్లి రమేష్ , శేఖర్ , రాము తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ చికెన్ అక్రమాలపై ఢిల్లీలో రాచాల ఫిర్యాదు



**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :**అనధికార నీటి వెలికితీత, ప్రభుత్వ భూమి అక్రమణ, పర్యావరణ ఉల్లంఘనలకు పాల్పడుత్ను స్నేహ చికెన్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కేంద్ర కాలుష్య నియంత్రణ మండలిలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం ఢిల్లీలోని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శిని కలిసి కంపెనీ చేస్తున్న అక్రమాలను వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్నేహ చికెన్ పరిశ్రమ తనిఖీ చేయని కార్యకలాపాలు పర్యావరణ క్షీణతకు, సహజ వనరుల క్షీణతకు, స్థానిక సమాజానికి తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలకు కారమవుతున్నాయని, ఈ ఉల్లంఘనలపై బాధిత రైతులు, నిర్వాసితులు ఆందోళనలు చేసినప్పటికి అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదు. స్నేహ చికెన్ పరిశ్రమకు వ్యతిరేకంగా కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జోక్యం కాలుష్య నియంత్రణ మండలి జోక్యం చేసుకొని తక్షణ పరిష్కారం చర్యలకు ప్రారంభించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో గల శంకర్ సముద్రం రిజర్వాయర్ నుంచి స్నేహ చికెన్ ఇండస్ట్రీస్ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రంగా నీటిని తీసుకెళ్తుందని, దీనివల్ల సాగునీరు, తాగునీరు కోసం రిజర్వాయర్ పై ఆధారపడిన స్థానిక రైతులు తీవ్రంగా నష్టపోత్నునారని ఆవేదన వ్యక్తం చేశారు. స్నేహ చికెన్ ఇండస్ట్రీస్, దాని కార్యకలాపాలపై తక్షణ పర్యావరణ ఆడిట్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. శంకర సముద్రం రిజర్వాయర్ కోసం నీటి వెలికితీత అనుమతులను తనిఖీ చేసి, పర్యవరణ ఉల్లంఘనలపై దర్యాప్తు చేసి పరిశ్రమకు అవసరమైన షోకాజ్ నోటీసులు జారీ చేయమని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిని ఆదేశించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ, నియంత్రణ అమలులో కేం ద్ర కాలుష్య నియంత్రణ మండలి నిబద్ధతను నేను విశ్వసిస్తున్నానని, ప్రభావిత ప్రాంతంలోని సహజ వనరులు, ప్రజారోగ్యం, వ్యవసాయ జీవనోపాధిని కాపాడేందుకు తక్షణ చర్యకు తీసుకోవాలని కోరినట్లు రాచాల తెలిపారు.

# కెఎల్ఐ, భీమా కాలువల్లో పెరిగిన జమ్ము తొలగించాలి



**ప్రజాపక్షం / వీపనగండ్ల:** మండల పరిధిలోని కల్వరాల సమీపంలో గల కెఎల్ఐ భీమా కాలువ ల్లో పెరిగిన జమ్ముగడ్డి వల్ల సాగునీరు ముందుకు వెళ్లలేక పంట పొలాలకు సాగునీరు అందటం లేదని ఈ వేసవి కాలంలోనైనా కాలువల్లో జమ్ము గడ్డిని తొలగించాలని నాగర్ కర్నూల్ జిల్లా పర్యటన శాఖ అధికారి కల్వరాల నర్సింహ సోమవారం జూరాల ప్రాజెక్టు ఎస్ఇ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా కాలువల్లో జమ్ముగడ్డి పెరగడంతో సాగునీరు ముందుకు సాగటం లేదని, దీనితో చివరి భూములకు సాగునీరు సరిగా అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని జమ్ము గడ్డిని తొలగించిరైతులు కష్టాలను తొలగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. త్వరలోనే సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి జమ్ముగడ్డి తొలగించేలా చర్యలు తీసుకొని రైతులకు సాగునీరు పూర్తి స్థాయిలో అందేలా చూస్తామని జూరాల ప్రాజెక్టు ఎస్ఇ శ్రీనివాసులు తెలిపినట్లు నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటక శాఖఅధికారికల్వరాలనర్సింహ తెలిపారు.

# ప్రజావాణిలో 3 ఫిర్యాదులు



**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :**ప్రతి సోమవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 3 మంది ఫిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా డిసిఆర్‌బి డిఎస్‌పి, ఇన్‌చార్జీ అదనపు ఎస్‌పి ఉమామహేశ్వర రావుకి ఫిర్యాదులు అందజేశారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి డిసిఆర్‌బి డిఎస్‌పి ఇంచార్జీ అదనపు ఎస్‌పి స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే భరోసాను కలిగించే విధంగా డిసిఆర్‌బి డిఎస్‌పిచర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో మొత్తం 3 ఫిర్యాదులు చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** ప్రజావాణిలోవచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధప్రాంతాలనుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల ఆర్జీలను అదనపు కలెక్టర్లు పి.అమరేందర్, దేవసహాయంలతో కలిసి ప్రజలనుంచి కలెక్టర్ బదావత్‌సంతోష్ ఆర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వివిధశాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారంకోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధితశాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూవాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్‌పోర్టల్‌లో ఆప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నేటి ప్రజావాణికి మొత్తం 57 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు అన్నిశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన లబ్ధిదారుల ఎంపిక వేగవంతం



**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :**ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేయాలని కోరుతూ వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో జిల్లా అధనపు కలెక్టర్ జి. వెంకటేశ్వర్లుకి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు ఆధ్వర్యంలో వనతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్‌చార్జీ పెద్దిరాజు మాట్లాడుతూ దేశంలో కార్పొరేట్ వ్యవస్థను దాటికి ప్రాబల్యం కోల్పోతున్న 18 గ్రామీణ చేతివృత్తులకు ప్రధాన మంత్రి నరేంద్రమోడి సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజనతో దళారి వ్యవస్థకు అవకాశం లేకుండా ఆన్‌లైన్ దరాస్తులను స్థానిక సంస్థల ద్వారా గుర్తించి ఎంఎస్‌ఎంఈ ఆధ్వర్యంలో చేతి వృత్తుల వారికి శిక్షణ సమయంలో రోజుకు 500 వేతనం శిక్షణ అనంతరం రూ. 15వేలు టూల్ కిట్ , సర్టిఫికెట్ అందజేసి సంబంధిత బ్యాంకుల ద్వారా మొదటిసారి రుణాన్ని 18 నెలల వ్యవధిలో లక్ష రూపాయలు, రెండవ దశలో 30 నెలల వ్యవధితో మూడు లక్షలు ఇప్పించే విధంగా ఏర్పాటు చేసిన విశ్వకర్మ యోజనలో గ్రామీణ ప్రాంతాల్లో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులను గుర్తించి వారికి శిక్షణ ఇప్పించడంలో సంబంధిత శాఖల సమన్వయంలో జిల్లాలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో దరఖాస్తుదారులు గ్రామ సచివాలయాలు ఎంపీడీఓ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారని జరిగిన సమన్వయ లోపాన్ని గుర్తించి లబ్దిదారు ఎంపికలు వేగవంతం చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు ని ప్రజావాణి ద్వారా కోరడం జరిగిందని జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జీ పెద్దిరాజు పేర్కొన్నారు. ప్రజావాణిలో బిజెపి వనపర్తి మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు ఆయా చేతివృత్తుల వారు పోతు తిరుపతయ్య మోడల శ్రీనివాసులు వడ్డే వెంకటయ్య, మండల రామకృష్ణ, పెద్ది రమేష్ , ఎత్వంకోటి టైలర్ కురుమయ్య, మండల వెంకటేష్ , అధ్దాల యాదగిరి, సూగురు వీరేష్ , బోయ రాజు, కొమ్ము మాసయ్య, పడాకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీకళాశాలలోనే నాణ్యమైన విద్య

ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** ప్రభుత్వ డిగ్రీకళాశాలలో నాణ్యమైన విద్యతోపాటు అన్నిసౌకర్యాలు అందుబాటులో ఉంటాయని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నెల్లికొండ ప్రభుత్వసైన్స్ డిగ్రీ కళాశాలకు సంబంధించిన 2025–26 అడ్మిషన్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తైన విద్యార్థులు ప్రభుత్వడిగ్రీ కళాశాలలోచేరి అందుబాటులో ఉన్న ఉచిత సేవలను ఉపయోగించుకొని మంచిస్థాయికి ఎదగాలన్నారు. అదేవిధంగా కళాశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులపై పరిశీలించి, ఏ అవసరం వచ్చినా అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, ఎఒ మహ్మద్‌ఇర్ఫాన్, సీనియర్ అధ్యాపకుడు కోదండరాములు, ఇతర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# 'యుపిఎస్‌పై యుద్ధభేరి' పోస్టర్ విడుదల



**ప్రజాపక్షం/కల్వకుర్తి :** సిపిఎస్‌స్థానంలో యుపిఎస్ అమలుకు వ్యతిరేకంగా పాత పెన్షన్‌విధానాన్ని అమలుచేయాలని మార్చి 2న చలో హైదరాబాద్ యుపిఎస్‌పై యుద్ధభేరి పోస్టర్ విడుదల తహసీల్దార్ ఇబ్రహీం విడుదలచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తుతరంలో అందరూ సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులుకావున ఈసమస్యపైన పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనికి పాతపెన్షన్‌లో ఉన్నమేముకూడా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. కావున మార్చి 2న నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రతి కార్యాలయంలో సిపిఎస్ ఒపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లాప్రధాన కార్యదర్శి లక్ష్మి నర్సింహ్మారావు, జిల్లా ఆసోసియేటేడ్ ప్రెసిడెంట్ సైదులు, డివిజన్ అధ్యక్షులు రాజేందర్, టిఎన్‌జిఒ అధ్యక్షులు సురేష్‌గౌడ్, కల్వకుర్తి అధ్యక్షులు మల్లేష్, ప్రధాన కార్యదర్శి రమేష్, చారగొండ మండల అధ్యక్షుడు రాములు, వెల్దండ మండల బాధ్యులు స్వామి, నరేష్, రవిప్రసాద్, విజయ్‌శంకర్, శ్రీనివాసులు, ఆంజనేయులు, రియాజ్ పాల్గొన్నారు.

# జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు మమత ఎంపిక

**ప్రజాపక్షం/నర్వ:** నర్వ మండల కేంద్రానికి చెందిన మ్యాదరి మధుబాబు పరమేశ్వరి పెద్దకూతురు ఎం.మమత గత నెల జనవరి 7నహైదరాబాద్ దోమలగూడ ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగు బాల్ క్రీడల్లో నారాయణపేట జిల్లా జట్టు తరపున ఆడి క్రీడ నైపుణ్యతను, క్రీడా మెలకువలను ప్రదర్శించి జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైనట్లు తండ్రి మ్యాదరి మధుబాబు ఆనందాన్ని వ్యక్తపరుస్తూ సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. జాతీయస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ క్రీడలకు మా కూతురు ఎం.మమత ఎంపికైనట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు విశ్రాంత పీఈటీ బి.గోపాలం సమాచారమిచ్చినట్లు మధుబాబు తెలిపారు. జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన మమత ఈ నెల 21 నుండి 23 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగు జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున పాల్గొంటుందని తండ్రి మధుబాబు తెలిపారు. జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు మా కూతురు మమత ఎంపిక కావడానికి కృషి చేసిన విశ్రాంత పీఈటీ బి.గోపాలంకు మధుబాబు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన మమతను రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం.శ్రీనివాసులు, సిహెచ్ ఐలయ్య, ఉపాధ్యక్షుడు బి.గోపాలం, నారాయణపేట జిల్లా అధ్యక్షకార్యదర్శులు సత్య ఆంజనేయులు, రమేశ్ కుమార్, గ్రామ ప్రజాప్రతినిధులు అభినందించారు.

# మహానగరి

## శ్రీరమణకాలనీల్లో డ్రైనేజీ పనులు

ప్రజాపక్షం/ఎల్‌బినగర్‌: హస్తినాపురం డివిజన్లోని శ్రీరమణ కాలనీ ఫేజ్1 లో కొంత కాలంగా డ్రైనేజీ సమస్యతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ సుమారు రూ.10 లక్షల యాభై వేలతో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ నిధులతో పనులు చేపడుతున్నామన్నారు. కాలనీలో నూతన సిసి రోడ్ల కోసం నిధులు మంజూరు చేస్తామని, అభివృద్ధి పనులకు కాలనీ సంక్షేమ సంఘాల సహకారం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిరిపురం యాదయ్య జయంతి

ప్రజాపక్షం/సరూర్‌నగర్ : మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరుడు సిరిపురం యాదయ్య సేవలు వెలకట్టలేనివని తెలంగాణ మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బేర బాలకిషన్ అన్నారు. సోమవారం తరంగా ఫౌండేషన్ ఛైర్మన్ సిల్వేరు వెంకట్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాదయ్య జయంతి వేడుకల్లో సామాజిక న్యాయ సాధన సమితి అధ్యక్షుడు ఆకుల అరవింద్‌కుమార్, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ డైరెక్టర్ బబ్బూరి ఆనంద్‌కుమార్‌లతో కలిసి బేర బాలకిషన్ పాల్గొని యాదయ్య విగ్రహానికి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ జై తెలంగాణ అంటూ ప్రాణ త్యాగం చేసి అప్పటి పాలకులకు కండ్లు తెరిపించారని కొనియాడారు.



## కెసిఆర్ హయాంలో బిసిలకు తీవ్ర అన్యాయం : ఆళ్ల రామకృష్ణ

ప్రజాపక్షం / ఖైరతాబాద్ : ఉమ్మడి ఎపిలో వెనుకబడిన 26 కులాలను ఆనాటి సిఎం కెసిఆర్ బిసి జాబితా నుంచి అన్యాయంగా తొలగించారని 26 కులాల పోరాట సమితి అధ్యక్షులు, విశ్రాంత చీఫ్ ఇంజినీర్ ఆళ్ల రామకృష్ణ విమర్శించారు. అదేవిధంగా, బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34శాతం ఉన్న రిజర్వేషన్లను 18శాతానికి తగ్గించి, కెసిఆర్ ప్రభుత్వం బిసిలను వంచించిందని మండిపడ్డారు. సోమవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఆయన మాట్లాడుతూ తొలగించబడిన 26 కులాలను బిసి జాబితాలో కలుపుతామని కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ హామీనిచ్చారని గుర్తుచేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం ఏడున్నర లక్షల కోట్లు అప్పు చేసి తెలంగాణ భవిష్యత్తును తాకట్టు పెట్టిందని ఆరోపించారు. కెసిఆర్ జన్మదినం తెలంగాణకు దుర్దినమని మండిపడ్డారు. బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. సమావేశంలో సమితి నేతలు కండ్రింగుల కృష్ణప్రసాద్, చిత్తూరు, వేణు, చొల్లంగి ప్రసాద్, మల్లుల చంద్రశేఖర్, బొందరి రమణ మూర్తి , భాస్కర్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలివే..

ప్రజాపక్షం/ఖైరతాబాద్‌:నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నదని సిబిడి, సి– 2 ఎడిఇ జి. నాగేశ్వర్‌రావు తెలిపారు. విద్యుత్తులైన్ల మరమ్మత్తు నిమిత్తం బాలాజీనగర్, అంబర్‌నగర్, లలితనగర్, రాంనగర్ గుండు పరిసర ప్రాంతాల్లో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిచిపోనున్నట్లు పేర్కొన్నారు. ఎల్ఎన్ నగర్, వారసిగూడ, అంబర్‌నగర్, అశోక్‌నగర్ నాలా, పుల్లయ్య బావి పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 గంటల నుంచి 1.30 గంటల వరకు విద్యుత్తు రాదని వివరించారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## కార్మికుల సమస్యలపై పోరాటం



ప్రజాపక్షం/ఎల్‌బి నగర్‌: కార్మికుల హక్కుల కోసం, కార్మికుల సమస్యలపై ప్రభుత్వాలపై నిరంతరం పోరాటాలు ఉంటాయని ఎల్‌బి నగర్ నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఇటీవల భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా మహాసభ నిర్వహించడంలో హయత్ నగర్ మండల కార్మికులకు జిల్లాల్లో ప్రాతినిధ్యం కల్పించడం సందర్భంగా వారికి హయత్ నగర్ మండల సిపిఐ కమిటీ తరుపున అభినంధించారు. రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులుగా చెంది వెంకట్, జిల్లా సహాయ కార్యదర్శిగా మందుల కృష్ణ, కవిత, రమేష్, శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికైనందున వారికి శాలువతో సత్కరించారు. మండల కార్యదర్శి శేషరాజు పల్లి శ్రీదేవి, ఎఐటియుసి ఎల్‌బి నగర్ నియోజకవర్గ కార్యదర్శి రమావత్ సక్రు నాయక్, అరుణ, సుశీల, యమునా, అలివేణి, యమూనా, జ్యోతి ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



ప్రజాపక్షం/తలకొండపల్లి: తలకొండపల్లిమండలం వెల్జాల్ గ్రామ పరిధిలో గల వెంకటాపూర్‌కుచెందిన కాంగ్రెస్ యువ నాయకుడు సొప్పరి రాఘవేందర్ వేములగేటు వద్ద ఆదివారం రోడ్డు ప్రమాదంలో మరణించారు.గ్రామ స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం వెంకటాపూర్ గ్రామనికి చేరుకుని సొప్పరి రాఘవేందర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వారికి తక్షణ సహాయంగా రూ.5వేలు రూపాయలు అందజేశారు.వెంకటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,సుదర్శన్ రెడ్డి,వెల్జాల్ మాజీ ఉప సర్పంచ్ అజీజ్,వద్దే రాజు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## కుల మతాలకన్నా.. మానవత్వం గొప్పది



ప్రజాపక్షం/షాద్‌నగర్: కుల మతాల కన్నా మానవత్వం ఎంతో గొప్పదని, దాన్ని నిలబెట్టే వ్యక్తులను ప్రతి ఒక్కరు అభినంధించాల్సిన అవసరం ఉందని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం పట్టణ శివారులో ఉన్న ఎఫ్‌సిఎన్ ఫౌండేషన్‌లో అనాధ వృద్ధులకు స్థానిక సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషా (కెసి), శ్యామల దంపతుల పెళ్ళిరోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు తాంద్ర విశాల శ్రావణ్‌రెడ్డి,కాశీనాథ్‌రెడ్డి,మామిడిశ్యాంసుందర్‌రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్, మహ్మద్ ఇబ్రహీం ఉన్నారు.మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మెన్ విశ్వం, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, మండలఅధ్యక్షులుశ్రీకాంత్‌రెడ్డి,హరినాథ్‌రెడ్డి, మాజీ ఎంపిపి ఇద్రీస్, మాజీ ఎంపిటిసి భార్గవ్‌కుమార్‌రెడ్డి, నేతలు చెంది తిరుపతిరెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, కొమ్ము కృష్ణ, రఘునాయక్, బాల్‌రాజ్ గౌడ్, శ్రీధర్ గౌడ్‌తోపాటు జర్నలిస్టులు లక్కాకుల రమేష్‌కుమార్,రంగనాథ్,సంజయ్‌కుమార్, శరత్‌కుమార్, రాఘవేందర్‌గౌడ్,శ్రీశైలం,రాకేష్,ఆర్‌కేరమేష్,సాయి రెడ్డి,కృష్ణ ఉన్నారు.

## కంటిచూపు ఎంతో ముఖ్యం

ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్: విద్యార్థులకు విద్యతోపాటు కంటిచూపు ఎంతో ముఖ్యమని షాద్‌నగర్ డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ వివరించారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్‌బిఎస్‌కేటిముల ద్వారా కంటి లోపాలు ఉన్న విద్యార్థులను గుర్తించి కంటి వైద్యులతో పరీక్షలు చేయించారు. విజయలక్ష్మీ మాట్లాడుతూ చదువుకునే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కంటీ పరీక్షల ప్రోగ్రాం ఆర్గనైజర్ డాక్టర్ విజయలక్ష్మీ , డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ షబా హయత్, డాక్టర్ పుష్పలత, డాక్టర్ సౌజన్య, డాక్టర్ పద్మాలత, పిఎంఓ చంద్రశేఖర్, రమేష్, నరేందర్‌రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ డాక్టర్ శ్రీనివాసులు, ఆర్‌బిఎస్‌కె టీమ్ సభ్యులు, వైద్యాధికారులు, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్లు

**జిహెచ్ఎంసి స్థాయీ సంఘం ఎన్నికలకు కాంగ్రెస్ నుండి ఏడుగురు, ఎంఐఎం 8మంది కార్పొరేటర్లు నామినేషన్లు**
**ఇరు పార్టీల ఒప్పందం మేరకు ఎన్నికలు ఏకగ్రీవం అయ్యే అవకాశం**



ప్రజాపక్షం/హైదరాబాద్ : జిహెచ్ఎంసి స్థాయీ సంఘం ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ గడువు సోమవారం ముగిసింది. కాంగ్రెస్ నుంచి ఏడుగురు కార్పొరేటర్లు నామినేషన్ దాఖలు వేశారు. అలాగే ఎంఐఎం నుంచి ఎనిమిది మంది కార్పొరేటర్లు నామినేషన్ దాఖలు చేశారు. దీంతో జిహెచ్ఎంసి స్థాయీసంఘం ఎన్నికలు ఏకగ్రీవం కానున్నాయి. కాంగ్రెస్ నుంచి బాబా ఫసిద్దీన్, రహ్మత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, హస్తినాపురం కార్పొరేటర్ బాణోతు సుజాత నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పటికే హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి గౌడ్, ఆర్‌సి పురం కార్పొరేటర్ పుష్ప నగేష్ కాంగ్రెస్ నుంచి నామినేషన్ వేశారు. 15 మంది ఉండనున్న స్థాయీసంఘంలో ఇరు పార్టీల ఒప్పందంతో కాంగ్రెస్ నుంచి ఏడుగురు, ఎం ఐఎం నుంచి ఎనిమిది మంది పోటీ పడుతున్నారు. మెజారిటీ సంఖ్యా బలం లేదని స్థాయీసంఘం ఎన్నికకు దూరంగా ఉండాలని బిజెపి నిర్ణయించింది. బిఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ దాఖలు చేశారు. అయితే సంఖ్యాబలం లేక పోవడంతో నామినేషన్లు విత్ డ్రా చేసుకునే ఆలోచనలో బిఆర్ఎస్ ఉన్నట్లు తెలుస్తోంది. జిహెచ్ఎంసిలో మొత్తం 150 మంది కార్పొరేటర్లు ఉంటే అందులో 15 మంది స్థాయీసంఘం సభ్యులను ప్రతి ఏడాది ఎన్నుకుంటారు.

## హైదరాబాద్ పరిసరాల్లో ఫామ్ ప్లాట్లు కొనొద్దు

**హైడ్రా కమిషనర్ రంగనాథ్**

ప్రజాపక్షం/హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో, చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్లాట్లు కొనుగోలు చేసే వారికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక సూచన చేశారు. ఫామ్ ప్లాట్ల పేరిట అనుమతులు లేని లేఔట్లలో ప్లాట్లను కొనుగోలు చేయవద్దని సూచించారు. అనుమతులు లేని లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే ఆ తర్వాత ఇబ్బందులు పడాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఫామ్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై నిషేధం ఉందని, అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలంలోని లక్ష్మి గూడ గ్రామ సర్వే నెంబర్ 50లోని 1.02 ఎకరాల్లో ఫామ్ ప్లాట్ల పేరిట లేఔట్ వేసి అమ్ముతున్నారంటూ హైడ్రాకు ఫిర్యాదు అందిందని రంగనాథ్ వెల్లడించారు. నిబంధనల మేరకు ఎక్కడా ఫామ్ ప్లాట్లను విక్రయించడానికి లేదని ఆయన స్పష్టం చేశారు. ఫామ్ ల్యాండ్ అం 2 వేల చదరపు మీటర్లు లేదా 20 గుంటల స్థలం ఉండాలని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఫామ్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయరాదని స్టాంపులు అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.

## రూ.27.5కోట్లతో అభివృద్ధి పనులు



ప్రజాపక్షం/షాద్‌నగర్: రాజకీయా పార్టీలకు అతీతంగా ప్రాం తాల అభివృద్ధికి నేతలందరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ అన్నారు. సోమవారం షాద్‌నగర్ మున్సిపాలిటిలో రూ.27.5కోట్ల కేంద్ర నిధులతో అభివృద్ధి పనులకు స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. డికె అరుణ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు వేరే అయిన అభివృద్ధి, సంక్షేమ పనులకు స్థానిక శాసన సభ్యులతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. ప్రాంతాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మున్సిపాలిటిలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బిజెపి నేతలు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, దేపల్లి అశోక్ గౌడ్, వంశీ కృష్ణ, మచ్చ సుధాకర్, మల్చలం మురళీ, చెట్ల వెంకటేష్, కాంగ్రెస్ నేతలు బాబర్‌ఖాన్, బాల్‌రాజ్ గౌడ్, యాదగిరి యాదవ్, మహ్మద్ ఇబ్రహీం, చెంది తిరుపతిరెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రావణి, లింగారెడ్డిగూడ అశోక్‌లు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా





ప్రజాపక్షం/అబ్దుల్లాపూర్‌మెట్‌: రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ సంఘం అధ్యక్షులుగా దాసరి ప్రసాద్, కోశాధికారిగా కేతారాజు నర్సింహ్మా ఎన్నికయ్యారు. ఆదివారం జూబ్లీహిల్స్ లోటస్ పాండ్ లోని రావినారాయణరెడ్డి ఆడిటోరియంలో జరిగిన జిల్లా మహాసభలలో అబ్దులాపూర్‌మెట్ మండలం పెద్ద అంబర్‌పేట పురపాలక సంఘం రావి నారాయణరెడ్డి నగర్‌కు చెందిన దాసరి ప్రసాద్‌ను జిల్లా అధ్యక్షులుగా, అబ్దులాపూర్‌మెట్‌కు చెందిన కేతరాజునర్సింహ్మాను జిలా కోశాధికారిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. వారు మాట్లాడుతూ తమను ఎన్నుకున్న కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. కార్మికుల సమస్యలపై పోరాడుతామన్నారు.

## నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు

**రంగారెడ్డి కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



ప్రజాపక్షం/రంగారెడ్డిప్రతినిధి:వేసవిలో జిల్లాలో ఎక్కడ నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం వేసవిలో మంచినీటి సమస్య నివారణపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పైప్ లైన్లు మరమ్మత్తులు చేయించి నీటి ఎద్దడిని నివారించాలని తెలిపారు.వేసవి కాలంలో నీటి సరఫరా సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయో గుర్తించి పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు.లీకేజీ మరమ్మతులు ఏమైనా ఉంటే వాటిపై దృష్టి పెట్టి ఎక్కడా త్రాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు.గ్రామ పంచాయతీ,మున్సిపల్,మండల,డివిజన్ స్థాయిలలో అందరు అధికారులు సమన్వయంతో పని చేసి,రాబోయే వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలేత్తకుండా ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నీటి పంపులు,మోటర్లు, వాల్స్ తోపాటు పైపులకు సంబంధించి మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో ఆయా గ్రామాలు నీటి సరఫరా అధికారులు సందర్శించి అందుకు కావలసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు.నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో గ్రౌండింగ్ అయిన పనులు పెండింగులో ఉంటే వెంటనే పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. అంతకుముందు ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలనుండి అర్జీలను కలెక్టర్ సి. నారాయణరెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత స్వీకరించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను ఆయా శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రం

ప్రజాపక్షం/నందిగామ: తెలంగాణ ఉద్యమ నాయకులు, రాష్ట్ర సాధకులు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌తోనే బంగారు తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు. సోమవారం కెసిఆర్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అంజయ్య యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చి అమలు చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కిందని గుర్తు చేశారు. మాజీ ఎంపిపి వై.రవీందర్ యాదవ్, జడ్పీవైస్ చైర్మెన్ ఈట గణేష్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల శాఖ మాజీ చైర్మెన్ రాజావరప్రసాద్, ఉద్యమ నాయకులు గడ్డం రాజ్యలక్ష్మీ, మున్సిపల్ మాజీ చైర్మెన్ నరేందర్, కోఆప్షన్ మాజీ సభ్యులు జమాల్ ఖాన్, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.



## రాష్ట్ర సాధన కోసం అపూర్వ కృషి

ప్రజాపక్షం/యాచారం/ఇబ్రహీంపట్నం:తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు ఇబ్రహీంపట్నం, యాచారం మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. కేసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఇబ్రహీంపట్నం అంబేద్కరు చౌరస్తా బిఆర్ ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. యాచారం మండల కేంద్రంలో బిసి సెల్ మండల కార్యదర్శి బోల్లంపల్లి వెంకటేశ్ ఆధ్వర్యంలో యాచారం ప్రభుత్వం ఆసుపత్రిలో కేక్ కట్‌చేసి రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణి చేశారు. మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసిఆర్ చేసిన కృషి ఎన్నడు మరువలేనిదని అన్నారు.ఇబ్రహీంపట్నంనాయకులుకృపేశ్,బుగ్గరాములు, వంగేటి లక్ష్మారెడ్డి , యాచారం మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి రమేశ గౌడ్, పాశ్చభాష, సహకార సంఘం చైర్మెన్‌తోటిరెడ్డి రాజేంధర్‌రెడ్డి,జెడ్పిటిసిచిన్నోళ్ళ జంగమ్మ యాదయ్య, మాజీ ఎంపిపి రజిత రాజు నాయక్, సినియర్ నాయకులు శ్రీనివాసచారి,చిక్కుడు గుండాలు, లిక్కి నర్సింహ్మారెడ్డి, యాదయ్య గౌడ్ ఎదటి సత్యపాల్, ఐవిఎస్‌రెడ్డి, మండలి గోపాల్, మహ్మద్ ఖాజు, కల్లూరి శివ, భీం యాదవ్, షమీమ్ తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర కల సాకారం







ప్రజాపక్షం/ఎల్‌బి నగర్‌: తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన గొప్పనాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను హస్తినాపురం డివిజన్‌లోని నందనవనంలో లక్కి హోటల్ వద్ద సంబరాలు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మ నాయక్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆందోజు సత్యం చారి, నాగిరెడ్డి, సయ్యద్ పాష, భీమాలాల్ తదితరులు పాల్గొన్నారు.

**బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లో...**, బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని వైదేహి నగర్ నార్త్ పార్కుల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా పార్కుల్లో మొక్కలు నాటారు. రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అనిల్ చౌదరి, మద్దగౌని సుమన్ గౌడ్, సతీష్ గౌడ్, గంగం శివశంకర్, సతీష్ చౌదరి, మనోజ్, సందీప్‌రెడ్డి, దయాకర్, శ్రీనివాస్, యంజాల బిక్షపతి, తిరుమలేష్ నేత, అశోక్‌రెడ్డి, వెంకటస్వామి, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

**మన్సూరాబాద్‌లో....**మన్సూరాబాద్‌డివిజన్‌లోని బిఆర్ఎస్ నాయకులు మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదినం వేడుకలను నిర్వహించారు. టంగుటూరి నాగరాజు, ఆనంద్ యాదవ్, యాదగిరి, చంద్రమోహన్, నరసింహ గౌడ్, వెంకన్న, అనిల్ కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను జాగృతం చేసిన జననేత

ప్రజాపక్షం/తలకొండపల్లి: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజలను జాగృతం చేసిన జననేత,దశాబ్దాల కలను సాకారం చేసిన జాతిపిత కేసీఆర్ అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్,మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ,మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్‌లు అన్నారు.రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండల కేంద్రము మరియు వెల్జాల్ గ్రామంలో అభిమానులు,కార్యకర్తల అధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.అభిమానులు,కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేకును బిఆర్ఎస్ నాయకులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకోని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పదేండ్ల బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దే అన్నారు.రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని,రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత జ్యోతయ్య,మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు రెహమాన్,సింగల్ విండో డైరెక్టర్ యాదయ్య,నరేందర్ గౌడ్,పెరుమల్ల మల్లేష్, ఈశ్వర్, సంపత్ కుమార్, రజినికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కల నెరవేర్చిన నేత





ప్రజాపక్షం/సరూర్‌నగర్‌: తెలంగాణ ప్రజల దశాబ్దాల కల నెరవేర్చిన నేత తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ అన్నారు. సోమవారం కెసిఆర్ జన్మదిన సందర్భంగా ఆర్‌కెపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో హరిపురికాలనీలో మొక్కలు నాటి అనంతరం అల్కాపురి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ శ్రీనివాస్‌రెడ్డి, కొంద్రు శ్రీనివాస్, రామాచారి, సాజిద్, వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**లోకసాని కొండల్‌రెడ్డి అధ్వర్యంలో** : మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్‌వింగ్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో సరూర్‌నగర్ డివిజన్‌లో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మధిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సరూర్‌నగర్ చౌడిలోని వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులతో కలిసి కేక్ చేశారు. అనంతరం వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుట్టం విజేందర్, కొండ గిరి గౌడ్, గౌని శ్రీనివాస్‌గౌడ్, ప్రత్యూష్, రాజుయాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**గడ్డిఅన్నారం డివిజన్‌లో** : గడ్డిఅన్నారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మధిన వేడుకలనువివేకానందనగర్‌లోనిర్వహించారు. మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్‌లు బిచినేపల్లి వెంకటేశ్వర్‌రావు, గద్దగుంటి రమేష్‌ముదిరాజ్ హాజరై శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలోపూజలు నిర్వహించారు. అనంతరం మొక్కలను నాటారు. ప్రదీప్‌గౌడ్, కృష్ణ, యాదశంకర్, విక్కిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల అభ్యున్నతికి కృషి



ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: నిరుపేదల అభ్యున్నతికి ఉప్పల వెంకటేష్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని మాజీ శాసనసభ్యులు జి.జైపాల్‌యాదవ్, గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం కెసిఆర్ జన్మదినం సందర్భంగా ఆమనగల్ మండల పరిధిలోని కోనాపూర్‌లో నిరుపేద కుటుంబానికి చెందిన బొడ్డుపల్లి జంగమ్మ అనే మహిళకు ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కెసిఆర్ జన్మదినంను పురస్కరించుకొని అప్పగించా రు. ఉప్పల వెంకటేష్ నిర్మించిన ఇంటిని నిరుపేదలకు అం దించే కార్యక్రమంలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, స్థానిక మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వా రా చేస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. అనంతరం రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మాట్లాడారు. కల్వకుర్తి నియోజకవర్గంలో భగవంతుడు నాకు,మా కుటుంబానికి పేద ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కలిగించడం తన అదృష్ట మన్నారు. రంగారెడ్డి జిల్లా ఎంపిపి ల సంఘం మాజీ అధ్యక్షురాలు,తలకొండపల్లి మాజీ ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,సర్పంచుల సంఘం జిల్లా నాయకులు,తలకొండపల్లి మండలం మాజీ అధ్యక్షులు జప్లావత్ గోపాల్ నాయక్,కల్వకుర్తి నియోజకవర్గం,ఆమనగల్,త లకొండపల్లి నాయకులు,ఉప్పల వెంకటేష్ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

**ప్రజాపక్షం/పరిగి :** మాజీ ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా పరిగి ప్రభుత్వ హాస్పటల్‌లో పలు సేవా కార్యక్రమాలు నిర్మయించిన రోగులకు పండ్లను అందించిన పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, పరిగి నియోజకవర్గంలోని పూడుర్, దోమ, కుల్కచర్ల, తదితర మండలల్లో కెసిఆర్ జన్మదినంను ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనంతరం గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు.

# మహానగరి

## సుధీర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మేడ్చల్ జిల్లా మాజి ఎంఎల్‌ఎ మలిపెద్ది సుదీర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఉమ్మడి శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం ఆయన నివాసానికి తరలివెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. శామీర్‌పేట మాజి రైతుబంధు సమితి అధ్యక్షుడు కమఠం కృష్ణారెడ్డి, జిల్లా ఆర్‌టిఎ మెంబర్ జైపాల్‌రెడ్డి, శామీర్‌పేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శంకర్‌గౌడ్, గౌనె మహేందర్‌రెడ్డిలు పూలబొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## ఎగ్జిబిషన్‌లో జైళ్ల శాఖ స్టాల్‌కు మొదటి బహుమతి

**ప్రజాపక్షం/చర్లపల్లి :** హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగిన 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (ఎగ్జిబిషన్) లో తెలంగాణా జైళ్ల శాఖ మై నేషన్ పేరిట ఏర్పాటపు చేసిన స్టాల్‌కు మొదటి బహుమతి లభించింది. సోమవారం ఎగ్జిబిషన్ ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా చర్లపల్లి కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ జె.రామచంద్రం బహుమతిని అందుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ నిరనాజన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీస్ దురిశెట్టి, తెలంగాణా మైనారిటిస్ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూట్ ప్రెసిడెంట్ ఫయీమ్ ఖురేషిలు పాల్గొన్నారు.

## పరికి చెరువు కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలి : ఉమా మహేష్

**ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్:** పరికి చెరువు కబ్జా కాకుండా కబ్జాదారుల నుంచి కాపాడేలా చర్యలు తీసుకోవాలని చెరువు పరిరక్షణ సమితి నాయకులు ఉమా మహేష్ అన్నారు. జగద్గిరిగుట్ట, గాజులరామారం పరిధిలో విస్తరించి ఉన్న పరికి చెరువును కాపాడాలని సోమవారం చెరువు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో హైడ్రా ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువును కబ్జా చేయవద్దని హైడ్రా కమిషనర్ సమావేశంలో సూచించినప్పటికి తిరిగి యధావిధిగా చెరువులో మట్టిని నింపుతూ కబ్జాకు పాల్పడుతున్నారన్నారు. నెల రోజులు ఇలాగే సాగితే ఉన్న చెరువు అంతా అన్యాక్రాంతం అవుతుందన్నారు. వెంటనే స్పందించి ముందుగా చెరువు స్థలంలో ఇల్లు నిర్మించకుండ, మట్టి పోయకుండ చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో స్పందించిన హైడ్రా కమిషనర్ అధికారులను ఖచ్చితంగా అక్కడ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నోటిసులు పంపించి తొలగించాలన్నారు. చెరువు పరిరక్షణ కోసం చర్యలు చేపట్టాలని సూచించారు. రెండు వారాల్లో పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయికుమార్ పంతులు, పవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## చిత్తారమ్మ చెరువులో మృతదేహం లభ్యం

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** సరదాగా గడపడానికి వెళ్లి చిత్తారమ్మ చెరువులో పడి మృతి చెందిన ఇద్దరు యువకుల్లో ఒకరి మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శామీర్‌పేట మండలం పొన్నాల్‌లోని చిత్తారమ్మ ఆలయానికి జగద్గిరిగుట్ట, నాగారంకు చెందిన ఆరుగురు యువకులు వెళ్లారు. వీరిలో ముగ్గురు ఈత కొడదామని చెరువులోకి దిగారు. ఒకరు బయటకురావడంతో అలకంటి సందీప్‌సాగర్, పాలసంతల బాలు ఇద్దరు చెరువులో మునిగిపోయారు. చెరువులో గాలింపు చేపట్టగా సందీప్‌సాగర్(27) మృతదేహం సోమవారం లభ్యమైంది. పాలసంతల బాలు మృతదేహం కొరకు పోలీసులు గాలిస్తున్నారు.





తూంకుంట మున్సిపాలిటి బిట్స్ జంక్షన్‌లో గత సోమవారం రెడిమిక్స్ ప్రమాద ఘటనలో గాయాలపాలైన గాయత్రి నగరంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచింది. అంతాయిపల్లికి చెందిన భవాని, గాయత్రిలు బిట్స్ జంక్షన్ వద్ద బస్సు కొరకు వేచిఉండగా రెడిమిక్స్ వాహనం వీరిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో శ్రీకర్ ఆస్పత్రికి తరలించారు. కాగా భవాని ఈ నెల 11న మృతి చెందిన విషయం తెలిసిందే.. గాయత్రీని మెరుగైన చికిత్స కొరకు నగరంలోని ఓ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం గాయత్రీ తుదిశ్వాస విడిచింది.

## వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్‌లు కల్పించాలి : గిద్దే రాజేష్

**ప్రజాపక్షం/పరిగి:** వచ్చే పంచాయతీ ఎన్నికలో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించకుంటే పరిగి నుంచి ఉద్యమం ప్రారంభిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట అధ్యక్షులు గిద్దే రాజేష్ అన్నా రు. పరిగి పట్టణంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ రాజస్థాన్, చత్తీస్‌ఘడ్ తరహాలో తెలంగాణలోను పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించేంతవరకు ప్రభుత్వంపై తమ పోరాటం ఆగబోదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, చుక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.



## బస్వరాజ్‌కు ఇన్సూరెన్స్ రంగంలో పురస్కారం

**ప్రజాపక్షం/తాండూరు:** తాండూరు ప్రాంతానికి చెందిన బిసి సంఘం యువనేత గత 20సవత్సరాలుగా ఇన్స్‌రెన్స్‌రంగంలో చేసిన విశేష కృషి కి జాతీ య, అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు. తాండూరు ప్రాంతానికి చెందిన బీసీ సంఘం యువనేత బస్వరాజ్ ఇటీవల మలేషియాలో టాటా ఏఐజీ ఇన్స్‌రెన్స్ సంస్థ నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పాల్గోన్నారు. ఆయన సేవలకుగాను ఈ సదస్సులో బస్వరాజ్‌కు అంతర్జాతీయ పురస్కారం వరించిందని తెలిపారు. బస్వరాజ్ తాండూరు లో బిసి సోషల్ మీడియా వేదికగా బిసి కులాల ఐక్యత, అభివృద్ధి తదితర అంశాలపై విశేష కృషి చేస్తున్న ఆయనకు బిసి సంఘం ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.



## సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్‌లో సమస్యలపై ప్రతిపాదనలు

### అధికారులకు కలెక్టర్ ఆదేశం



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** త్వరలో జరుగనున్న పదో తరగతి పరీక్షల్లో అధిక మార్కులు సాధించాలన్న లక్ష్యంతో విద్యార్థులందరూ పోటాపోటీగా చదవాలని జిల్లా కలెక్టర్ గౌతం సూచించారు. సోమవారం మేడ్చల్ మండలంలోని కిష్టాపూర్‌లోని తెలంగాణా రాష్ట్ర సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలను ఆయన తనిఖీ చేసారు.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, కంప్యూటర్లు, ఉపకార వేతనాలులాంటి అనేక సదుపాయాలను అందిస్తోందని, వీటిద్వారా విద్యార్థులు ఉన్నత ప్రమాణాల తో తమ జీవితాలను సుగమం చేసుకొంటూ ఉన్నత పౌరులుగా దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. అక్కడి తరగతి గదులు, మౌలిక సదుపాయాలు, వంట, డైనింగ్ రూంలు పరిశీలించారు. కాగా పాఠశాల ప్రిన్సిపాల్ లలిత, జోనల్ అధికారి రజితలు పాఠశాలలో అవసరమైన మేజర్, మైనర్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. పాఠశాలలో కూలిపోయిన ప్రహరీ గోడ పునర్నిర్మాణం, హాస్టల్ గదుల్లో ఫ్యాన్‌లు, లైట్లు, విద్యుత్ మరమ్మత్తు పనులు, కొత్త డ్రైనేజి పైప్ లైన్, మరుగు దొడ్లు, ఫ్లోరింగ్ మరమ్మత్తు లాంటి అనేక ఇబ్బందులను గమనించిన కలెక్టర్ అవాక్కై వీటికి సంబంధించి ప్రతిపాదనలు, వ్యయ అంచనాలు వెంటనే పంపాలని ఆదేశించారు.

## అణగారిన వర్గాల ప్రజల క్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

### ఎన్ఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు కొలను రాజశేఖర్ రెడ్డి



**ప్రజాపక్షం/నిజాంపేట్:** అణగారిన వర్గాల ప్రజల క్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలను రాజశేఖర్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ కార్పొరేషన్, బాచుపల్లి చౌరస్తాలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొలను రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బీసి కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. బీసి కులగణనతో బిసిలకు సరైన న్యాయం జరుగుతుందని, ఎస్సీ వర్గీకరణనతో దళిత వర్గాలకు న్యాయం చేకూరుతుందని అన్నారు. అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ముఖ్యఉద్దేశ్యమ ని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మరింతగా కాంగ్రెస్ బలోపేతానికి పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొలను వీరేందర్ రెడ్డి, చిట్ల దివాకర్, జగదీశ్, కాంగ్రెస్ నాయకులు కొలను జీవన్ రెడ్డి, ప్రవీణ్, రవిరెడ్డి, శంకర్, పాల్గొన్నా రు.

## టాస్క్ ఫోర్స్ దాడులలో రూ.10లక్షల విలువైన నకిలీ పత్తి విత్తనాలు సీజ్

### ఎపి,కర్నాటక కేంద్రంగా తెలంగాణలో విక్రయాలు : జిల్లా ఎస్‌పి నారాయణరెడ్డి

**ప్రజాపక్షం/తాండూరు:** వికారాబాద్ జిల్లా మండల కేంద్రమైన పెద్దేముల్‌లో జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. సోమవారం ఉదయం పెద్దేముల్‌లో దాడులు నిర్వహించిన జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు సుమారు రూ.10లక్షల విలువైన 550 క్వింటాళ్ళ నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి వెల్లడించారు. జిల్లా ఎస్పీ వెల్లడించిన వివరాల ప్రకారం పెద్దేముల్‌లో జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు, పోలీసులు, వ్యవసాయాధికారులతో కలసి సంయుక్తంగా దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఎపి, కర్నాటక రాష్టానికి చెందిన అక్రమార్కులు తెలంగాణ కేంద్రంగా నకిలీ పత్తి విత్తనాలను విక్రయాలకు రైతులను నిలువున మోసగించడానికి వికారాబాద్ జిల్లా పెద్దేముల్‌లో నకిలీ విత్తనాలను విక్రయించారు. ఇది గమనించిన జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు పెద్దేముల్‌లో అనుమానాస్పందంగా కనిపించిన వ్యక్తిని పట్టుకుని తనిఖి చేయగా అతని వద్ద ఏలాంటి అగ్‌మార్క్ లేని నకిలీ విత్తనాలను గుర్తించారు. అతనిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా మర్తూర్ మండల పరిధి చెందిన వసంత్‌రావు కర్నాటక రాష్ట్ర యాద్గీర్ జిల్లా, గుర్మీటికల్ తాలూకా గాజార్ కోట్ గ్రామంలో నివాసం ఉంటూ గత పదిహేను సంవత్సరాలుగా నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్నాడని గుర్తించారు. గుర్మీటికల్ నుండి నాలుగు సంచులలో నఖిలీ పత్తి విత్తనాలు పెద్దేముల్‌లో రైతులకు విక్రహించడానికి వచ్చారని తెలిపారు. సీజన్‌కు ముందే వచ్చి నకిలీ విత్తనాలు రైతులకు విక్రహిస్తే ఎవ్వరికి అనుమానం రాకుండా ఉంటుందని భారి స్కేచ్ చేశారు. అతనిపై అనుమానం వచ్చి తనిఖీ లు చేయగా భారీగా నకిలీ పత్తి విత్తనాలు పట్టుబడినట్లు తెలిపారు.

వసంత్‌రావు నాలుగు సంచులలో రూ. 7.20లక్షల విలువగల నాలుగు క్వీటాళ్ళ నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పెద్దేముల్‌లో విక్రయానికి తీసువచ్చిన 150కిలోల విత్తనాలను సీజ్ చేసిన ట్లు తెలిపారు. మొత్తం రూ. 10లక్షల విలువైన 550కిలోల నకిలీ విత్తనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. వసంత్ రావుపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు, తాండూరు రూరల్ సిఐ నగేష్, పెదేముల్ ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్, వ్యవసాయాధికారులు, పోసీలు సిబ్బంది ఉన్నారు.

## సంత్ సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో సమాజ సేవకు తోడ్పాటు

### జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



**ప్రజాపక్షం/ వికారాబాద్ ప్రతినిధి:** సంత్ సేవాలాల్ మహరాజ్ 286 జయంతిని పురస్కరించుకొని గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆయన చిత్రపటానికి పులమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో సంచార జాతులుగా ఉండే బంజరాలను చైతన్యపరచడంలో కీలకపాత్ర పోషించారాన్నరు. సంత్ సేవాలాల్ జంతు బలి నిషేధాన్ని ప్రచారం చేసిన గొప్ప అహింసావాదని కలెక్టర్ తెలిపారు. గోవు యొక్క ప్రాధాన్యతను గుర్తించి వాటిని కాపాడే దిశగా కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. అనంతపూర్ జిల్లా గుత్తి మండలంలో జన్మించిన సేవాలాల్ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మహారాష్ట్ర ప్రాంతాల్లో పర్యటించి బంజారాల ఎదుగుదలకు ఎంతగానో కృషిచేసి బంజారాల అరాధ్యదైవంగా కీర్తించబడతున్నారని కలెక్టర్ అన్నారు. కుల మతాలకు అతీతంగా, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా, జంతుబాలి నిషేధంకోసం కృషి చేసిన అహింసావాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, ట్రైనింగ్ కలెక్టర్ ఉమమరతి, కమల్ రెడ్డి,శ్రీనివాస, వివిధశాఖ అధికారులు పాల్గొన్నారు.

**ప్రజావానికి 98 ఫిర్యాదులు: అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**

ప్రజావాణికి 98 ఫిర్యాదులు స్వీకరించడం జరిగింది అని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ ప్రాంతాలనుండి వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని అధికారులను అదేశించారు.



## ఉన్నత ప్రమాణాలతో విద్యనభ్యసించాలి

### అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, సౌకర్యాలను సద్వినియోగపరచు కొంటూ విద్యార్థులు ఉన్నత ప్రమాణాలతో విద్యనభ్యసించి తమ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా సూచించారు. సోమవారం శామీర్‌పేటలోని తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రి కళాశాల, జగద్గిరిగుట్టలోని పిజి మహిళా కళాశాలను ఆమె తనిఖీ చేసారు. విద్యార్థులకు సరైన మౌళిక సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా లేదా, ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థులు చదువుతున్న తీరు, బోధనా తీరును పరిశీలించి వారికి సరిపడే విధంగా కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు ఉన్నాయా లేదా, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతోందా లేదా అని అడిగి తెలుసుకొన్నారు. జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఇష్రత్ తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## అప్పుడే పుట్టిన బిడ్డ.. రోడ్డుపై వదిలేసిన కసాయి తల్లి



**ప్రజాపక్షం/అల్వాల్ :** అభం శుభం తెలియని పసిగుడ్డును రోడ్డుపై వదిలేసి ఓ కసాయి తల్లి పసికందుకు జన్మనిచ్చిన కొన్ని గంటల వ్యవధిలోనే రక్తపు మరకలతోనే పేపర్‌లో చుట్టి రోడ్డుపై వదిలేసిన సంఘటన అందరి హృదయాలను కలచివేసింది. అమ్మ అనే పదానికి మాయని మచ్చ తీసుకొచ్చిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటుచేసుకుంది. వెంకటాపురం డివిజన్ భూదేవి నగర్ పోచమ్మ గుడి వద్ద ఓ పసికందును రోడ్డుపై పడేసి పోవడంతో పోలీసులు సంఘటన స్థలానికి వెంటనే చేరుకుని ఆ పసికందును హైదరాబాద్ నీలోఫర్ ఆస్పత్రికి తరలించారు. శిశువు ఇదే ప్రాంతానికి చెందినదా వేరే ప్రాంతానికి చెందినవారు ఇక్కడికి వచ్చి వదిలివేసి వెళ్లారా అనే విషయం పూర్తిస్థాయిలో తెలియ రాలేదు.

## మూడుచింతలపల్లి ఎంపిడిఒగా గీతారెడ్డి



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మూడుచింతలపల్లి మండల పరిషత్ ఎంపిడివోగా గీతా రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ నెల 11న మూడుచింతలపల్లి ఎంపిడివోగా ఉత్తర్వులు అందినప్పటికి కలెక్టరేట్‌లో విధు ల కారణంగా సోమవారం భాధ్యతలు చేపట్టారు. గతంలో ఘట్‌కెసర్ ఎంపిడివోగా విధులు నిర్వహించారు.

## ప్రజావాణిలో 77 ఫిర్యాదులు

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సత్వర పరిష్కారానికి అందించే ఫిర్యాదులను వెంటనే పరిశీలించి న్యాయం చేకూర్చాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, లా అధికారి చంద్రావతిలు ఇతర విభాగాల అధికారులతో కల్సి అర్జీలను స్వీకరించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి లో వచ్చిన 77 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత ప్రభుత్వ శాఖాధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరిస్తూ వాటికి సంబంధించిన పూర్తి వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయటంతో పాటు వాటి వివరాలను సంబంధిత ఫిర్యాదుస్తులకు తెలియ చేయాలని, పరిష్కరించ లేక పోతే దానికి కారణాలను సైతం తెలియచేయాలని అధికారులను సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం కనపరచ వద్దని హెచ్చరించారు.



## నగల షాప్‌ను ప్రారంభించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు

**ప్రజాపక్షం/శామీర్‌పేట:** మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రిలో శ్రీహరి ఈశ్వర జ్యూవల్లర్ షాపును టిపిసిసి అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్‌యాదవ్ సోమవారం ప్రారంభించారు. షాప్ యజమాని మునిగల్ల నరేందర్‌చారీ కుమారుడు నవీన్‌చారీ మాట్లాడుతూ వినియోగదారులకు అన్ని రకాలైన నగలను సరసమైన ధరలకు విక్రయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్, మాజి సర్పంచ్ దోసకాయల వెంకటేష్, నాయకులు విష్ణుగౌడ్, తుంకి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

**ప్రజాపక్షం/బోడుప్పల్ :** భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకలలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. నగర పరిధిలోని వివిధ డివిజన్లలో వృక్షార్చనలో భాగం గా మొక్కలు నాటడ ం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయడం మొదలైన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అరవై ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసి, తొమ్మిదిన్నర ఏండ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపి, అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామాగా నిలిచిన మహానేత కెసిఆర్ దీర్ఘాయుష్యంతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవ్వాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూ రి మహేష్, లేతాకుల మాదవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, పార్టీ శ్రేణులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**నవాబుపేట్‌లో :** గత పది సంవత్సరాలనుండి బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని నవాబుపేట మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి అన్నారు. గౌరవ అధ్యక్షులు పెట్లోళ్ల భరత్ రెడ్డి మండల పార్టీ నాయకులతో కలిసి మాజీ సిఎం కెసిఆర్ 71వ జన్మదినోత్సవం సందర్భంగా మాణిక్యప్రభూ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణి చేసి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మాజీ సిఎం కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే నుంచి కేంద్ర, రాష్ట్ర మంత్రిగా, తెలంగాణకు రెండు సార్లు సిఎంగా పని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధికార ప్రతినిధి సుధాకర్, ముఖ్య సలహాదారులు విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఘనపురం శాంతికుమార్, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, కార్యదర్శి మాణిక్ రెడ్డి, మాణిక్ రెడ్డి, కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



**జగ్గంగూడలో అనాధాశ్రమంలో పండ్ల పంపిణి**

మాజి సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు మూడుచింతలపల్లిలో ఘనంగా నిర్వహించారు. మూడుచింతలపల్లి మాజీ సర్పంచ్ జాం రవి పెద్ద ఎత్తున కేక్‌కట్ చేసి కేసిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే లింగాపూర్ తాండాలో మాజి ఎంపిటిసి భర్త సర్వన్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. జగ్గంగూడలోని అనాధాశ్రమంలో చిన్నారులకు పండ్లు పంపినీ చేశారు. ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని పలు గ్రామాల్లో కేసిఆర్ జన్మదిన వేడుకలు జరుపుకుని స్వీట్లు, పండ్లు పంపిణి చేశారు. సిఎం కెసిఆర్ న్యాయకత్వం వర్ధిల్లాలి అంటు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్‌రెడ్డి, మాజి సర్పంచ్‌లు కృపాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

**అల్వాల్‌లో :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జన్మనిచ్చిన కారణ జన్యుడు కెసిఆర్ మళ్ళీ సిఎం అవుతారని మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఓల్డ్ ఆల్వాల్ ప్రాథమిక ఆసుపత్రిలోని కెసిఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్, ఎంబిసి మాజీ చైర్మన్ నంది కంటి శ్రీధర్, స్థానిక నాయకులు డోలి రమేష్, రమేష్, సాజిద్, తదితరులు పాల్గొన్నా రు.



**మల్కాజిగిరి/కాప్రా:** ఉప్పల్, మల్కాజిగిరి నియోజక వర్గాల్లోని పలు ప్రాంతాల్లో సోమవారం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ డివిజన్‌లో పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చీరలను పంపిణీ చేయగా చిలుకానగర్ డివిజన్‌లోని చౌరాస్తాలో స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ఆధ్వర్యంలో, హబ్సిగూడ డివిజన్‌లో కేక్ కట్‌చేసిన కార్యక్రమాల్లో మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని తెలంగాణా రాష్ట్ర సాధనకు కెసిఆర్ పోరాటం చరిత్రలో నిలిచి పోతుందన్నారు. చర్లపల్లి డివిజన్‌లోని చక్రిపురం చౌరాస్తాలో జరిగిన కెసిఆర్ జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసారు. మల్కాజిగిరి చౌరాస్తాలో జరిగిన కెసిఆర్ జన్మదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి, నంది కంటి శ్రీధర్, కార్పొరేటర్ మేకల సునీత, మాజీ కార్పొరేటర్ మురుగేష్, రాము యాదవ్, హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

